విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 21, మే 2023

మిస్సమ్మ భూముల్లో మాజీ ఎమ్మెల్యే బిఎన్ఆర్ కుటుంబం దౌర్జన్యాలు ఆపండి

- పోలీసుల అండదండలతోనే మిస్సమ్మ భూముల్లో కబ్జాలు
- పేద ప్రజల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్న పోలీసులు
- ఎంపి తలారి రంగయ్య కు సీపీఐ వినతి పత్రం
- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ స్వామి, నగర కార్యదర్శి శ్రీరాములు

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : నగర నడిబొడ్డున దాదాపు 2 వందల కోట్ల రూపాయల విలువ చేసే క్రైస్తవ మిషనరీ మిస్సమ్మ భూములను మాజీ ఎమ్మెల్యే గురునాథరెడ్డి, ఆయన సోదరులు,ఎర్రి స్వామి రెడ్డి కబ్జా చేసేందుకు ఎంతటి దౌర్జన్యానికైనా వెనుకాడటం లేదని వారినుండి ఆ భూములను కాపాడాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ స్వామి, నగర కార్యదర్శి శ్రీరాములు పేర్కొన్నారు.ఈమేరకు శనివారం మిస్సమ్మ భూముల కమిటీ ఆధ్వర్యంలో అనంతపురం ఎంపి తలారి రంగయ్య కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 7 ఎకరాల 67 సెంట్లు ఉన్న మిస్సమ్మ కాంపౌండ్ సిఎస్ఐ చర్చి స్థలాన్ని దౌర్జన్యంగా కబ్జా చేసేందుకు మాజీ ఎమ్మెల్యే గురునాథరెడ్డి కుటుంబం పోలీసుల అండతో ప్రయత్నిస్తోందన్నారు.2007 ఆయా భూముల్లో నివాసం ఉంటున్న పేదలను, విద్యాసంస్థలను ఖాళీ చేయించేందుకు పలుమార్లు దౌర్జన్యాలకు దిగుతున్నారన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సహా మాజీ ముఖ్య మంత్రులు కిరణ్ కుమార్ రెడ్డి,చంద్రబాబు నాయుడులు వారి వారి హాయాంలో బిఎస్ఆర్ నిర్మాణ సంస్థల ఆగడాలకు అడ్డుకట్ట వేశారని గుర్తు చేశారు.బిఎస్ఆర్ సోదరులు నకిలీ పత్రాలు సృష్టించి అక్రమంగా వ్యవహరిస్తున్నారని ఆ పత్రాలను రద్దు చేయాలని చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా కమిటీ వారు కోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు.న్యాయస్థానం లో తుది తీర్పు వెలువడే వరకు మిస్సమ్మకు చెందిన భూముల్లో ఎలాంటి అక్రమ కట్టడాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఏళ్ళ తరబడి నివాసమున్న స్థానిక ప్రజలకు, అదే ప్రాంతంలో ఉన్న విద్యాసంస్థలకు రక్షణ కల్పించాలన్నారు.పోలీసు అధికారులే కబ్జా కోరులకు అండగా నిలబడి అక్కడే ఏళ్ళ తరబడి నివాసమున్న పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.మిస్సమ్మ స్థలాన్ని పేద ప్రజలకు చెందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సి ఎస్టీ జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి, సీపీఐ నగర సహాయ కార్యదర్శులు రమణ అల్లిపీరా, ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, సీపీఐ ఎమ్ ఎల్ న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి వీర నారప్ప, రైతు కూలీ సంఘం నాయకుడు కృష్ణ, మిస్సమ్మ కాలనీ వాసులు మంజునాథ, రామకృష్ణ, నాగేంద్ర,సుబ్బారాయుడు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలమైన రోడ్లు, పార్కింగ్ స్థలాలు టాయిలెట్స్ ఉండాలి

విశాలాంధ్ర - గుంతకల్లు : పట్టణ సమస్యలపై సిపిఐ నాయకులు శనివారం మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ మాట్లాడుతూ మెయిన్ రోడ్డు 60 అడుగులు రోడ్డు కొన్ని ప్రాంతాలలో సౌకర్యాలు తక్కువగా ఉండి మునిసిపల్ రోడ్లు అక్రమణాలకు గురైనాయన్నారు. ఇకపోతే ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలు ఎక్కడ పెట్టలేదన్నారు. వాహనాలు ఎక్కడ పెట్టుకోవాలో మరియు మెయిన్ రోడ్ లో ఎక్కడ కానీ నిర్దేశిత ప్రాంతాలలో టాయిలెట్స్ ప్రత్యేకంగా వసతి స్త్రీ పురుషుల కొరకు లేనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కసాపురంకు పోయే రోడ్డులో చిన్న రైల్వే బ్రిడ్జి ఉన్నది దీనివలన ట్రాఫిక్కుకు పూర్తి అంతరాయం ఏర్పడిందన్నారు. గుంతకల్లు నుండి ఖాదరపేట అనంతపురం సంబంధించిన రైల్వే లైన్ లకు ఇటీవల చాలా రైలు మళ్ళించినారని అందువలన ధర్మవరం గేటు వద్ద ఎక్కువసార్లు ఎక్కువ సేపు గేటు ముయ్యడం వలన ట్రాఫిక్ సమస్యలు ఏర్పడిందన్నారు. ఇక మున్సిపాలిటీ ఉన్నది కేవలం ఇంటి కొళాయి చెత్త పన్నులు వసూలు చేసుకోవడానికి కాకుండా దయనందిన సమస్యలతో పాటు ప్రజల మౌలిక సౌకర్యాలు కల్పించవల సిన అవసరం బాధ్యత మున్సిపాలిటీ పైన ఉందన్నారు.ఇక మున్సిపాలిటీ పాలకవర్గం కూడా పట్టణ సుందరీకరణ గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఇతర పట్టణాలలో ధర్మవరం, తాడిపత్రి ,హిందూపురం లోపలికి ప్రవేశించే రోడ్లను వెడల్పు చేసి డివైడర్ను నిర్మించి పెద్దపెద్ద విద్యుత్ స్తంభాలకు లైట్లు వేసి సుంద్రీకరణ చేశారని కానీ గుంతకల్లు లోపలికి ప్రవేశించే రోడ్లు ఆలూరు రోడ్డు, బళ్లారి రోడ్డు ,గుత్తి ,ఉరవకొండ రోడ్డును, కసాపురం రోడ్లను ఎందుకు వెడల్పు చేయకూడదని ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులకు పాలకవర్గాన్ని కి శ్రద్ధ ఉంటే ఈ పనులు చేయగలరాని తెలిపారు.తక్షణమే పట్టణ ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని కోరారు.లేదంటే పట్టణ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు శ్రీకారం చుట్టు వలసి వస్తుందని హెచ్చరించారు.మెయిన్ రోడ్డు మొత్తం 60 అడుగుల రోడ్డుగా వెడల్పు చేయాలన్నారు.మెయిన్ రోడ్డు ఇరుపక్కల పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలన్నారు.బజార్లో టాయిలెట్స్ నిర్మించాలన్నారు.కసాపురం రైల్వే బ్రిడ్జి పై ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలన్నారు.ధర్మవరం గేటు దగ్గర భూగర్భ రహదారిని ఏర్పాటు చేయాలన్నారు,కసాపురం పోయే రోడ్డు మాదిరిగా గుత్తి ఆలూరు, బళ్లారి, ఉరవకొండ రోడ్లను వెడల్పు చేసి డివైడర్లను నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎం డి గౌస్,ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తలారి సురేష్, ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి పుల్లయ్య, ఏఐవైఎఫ్ నాయకులు శివానంద్, సిపిఐ నాయకులు రాజు,హరి తదితరులు పాల్గొన్నారు.

కవిత మృతిపై సమగ్ర విచారణ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అబార్షన్ వికటించి మృతి చెందిన కవిత ఎంక్వైరీ రిపోర్టు కోసం సత్యసాయి జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దర్శినమల పరిధి లోని చిగిచెర్ల గ్రామం వున్న కవిత తల్లి తండ్రులను లక్ష్మీనారసమ్మ, సాకే పెద్ద ఓబులేసు మరియు చెల్లెలు సుజాత ను అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వీరబ్బాయి , జిల్లా నోడల్ అధికారి (పిసిపిఎన్‌డీటియాక్ట్) డాక్టర్ యుగంధర్ నాలుగు నెలల గర్భవతి అయిన కవిత చనిపోవడానికి కారణాల గురించి సమగ్ర విచారణ చేపట్టారు. శనివారం విచారణలో భాగంగా కవిత తల్లి, తండ్రులను విచారించగా అబార్షన్ చేసినందుకు డాక్టర్ కు 23 వేల రూపాయలు తీసుకొనడం జరిగిందని విచారణ లో తెలియ చేశారు. చుట్టుపక్కల ఇంట్లో వారిని విచారణ చేయగా డబ్బులు ఇచ్చినది వాస్తవమే అని తెలిపారు.కవిత తల్లి తండ్రి మరియు చెల్లి సుజాత విచారణకు పూర్తిగా సహకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ సెల్వని, డెమో భారతి డిప్యూటీ డెమో త్యాగరాజు, హెల్త్ డిక్టేటర్ సుబ్రహ్మణ్యం వేణుగోపాల్, గుట్టూరు మెడికల్ ఆఫీసర్ దిలీప్ కుమార్ మరియు సిబ్బంది సి హెచ్ ఓ, ఎమ్ పి హెచ్ ఇ ఓ, ఏఎన్ఎం , ఆశ, ఏ డబ్ల్యు డబ్ల్యు లు పాల్గొన్నారు.

ఆగిన కల్వర్టు నిర్మాణం... ఇబ్బందుల్లో జనం

విశాలాంధ్ర-విడపనకల్లు: మండలంలోని చీకలగురికి గ్రామంలో మధ్య ఉన్న పెద్ద వంక పై కల్వర్టు నిర్మాణం ఆగిపోయింది. గత ఏడాదిన్నర క్రితం మండలంలోని భారీ వర్షాలు కురవడంలో ఉన్న పాత కల్వర్టు నీటి ఉధృతికి కొట్టుకుపోయింది. అయితే అధికారులు తాత్కాలికంగా గ్రామస్తులు గతంలో తాత్కాలిక కల్వర్టును ఏర్పాటు చేసుకున్నారు. అయితే ప్రభుత్వ అధికారులు స్పందించి కల్వర్టు మంజూరు చేయడంతో ఆ కల్వర్టు కూడా పూర్తి దశలోపూరి కాకపోవడం తోనిర్మాణం పూర్తి కాలేకపోవడం అర్ధాంతరంగా ఆగిపోయింది. అయితే ఈ కల్వర్టుపై ప్రయాణించే వాహనదారుడు గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళలో భయం భయంగా ఈ మార్గంలో వెళుతున్నట్లు వాహనదారులు వాపోయారు ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణం పూర్తి చేయాలని గ్రామస్తులు వివరణ కోరగా ఇన్చార్జ్ పంచాయతీ రాజ్ మధుసూదన్ రావు జేఈఈ మండల పరిషత్ నందు రెండు లక్షల వరకు నిధులు మంజూరు అయ్యాయి అని వాటికీ సంబంధించిన పనులు వారం రోజుల్లో కాంట్రాక్టర్ ప్రారంభిస్తామని తెలిపారు.

ఆర్డీజీ 29:

ఘనంగా ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని గోవిందవాడ గ్రామంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం యువకులు బంగి చిన్నప్ప, శివ, సోమనాథ్, ఎస్ వన్నూరు స్వామి, ఓ తురు సుంకన్న, ఆర్కే అనిల్, రమేష్, మధు, సురేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండల పరిధిలోని ఉండబండ గ్రామంలో శనివారం ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా అభిమానులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తెదేపా యువ నాయకులు ఉండబండ వన్నూరు స్వామి. కొండాపురం హరి శంకర్, కిరణ్, నరేష్, ప్రసాద్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

యాడికి: మండల కేంద్రంలోని వెంగమ నాయుడు కాలనీలో ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి అభిమానులు ఘనంగా నిర్వహించారు .ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా అభిమానులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు, మండలం లోని రాయలచెరువు గ్రామంలో ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు . అదేవిధంగా రాయల చెరువు రైల్వే స్టేషన్, బస్టాండు, యాడికి చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంతాల్లోని యాచకులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు వేల్పుల నాగరాజు , మాయ కుంట్ల రాంబాబు, వేల్పుల మల్లికార్జున, రమణ, తన్వీర్, సోమ రాజేష్, రవి, హరి పాల్గొన్నారు.

అపారిశుధ్యం మెరుగుపడెనా.?

విశాలాంధ్ర-విడపనకల్లు: పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యమే మహాభాగ్యం అంటు అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాలకు వచ్చినప్పుడు ప్రసంగాలతో ఊదరగొడతారుపై మాత్రం దృష్టి సారించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాలలో దోమల నివారణకు ఫాగింగ్ యంత్రాలు, కాలువలలో బ్లీచింగు చల్లడం పంచాయతీల్లో అంతంత మాత్రంగానే జరుగుతున్నాయి. దీంతో గ్రామాల్లో దోమల బెడద తప్పడం లేదని వాపోతున్నారు. విడపనకల్లు మండలంలో చీకలగురికి గ్రామ సచివాలయం సమీపంలో ఉన్న బిసి కాలనీ వీధి కాలువలలో చెత్త చెదారం పేరుకపోయింది. దీంతో కాలువలో మురుగు నీరు నిల్వ ఉండిపోయి దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించక పోవడంతో ఈ పరిస్థితి నెలకొందని గ్రామస్తులు అంటున్నారు. చెత్తా చెదారం రోడ్డు పక్కన వేయడం వల్ల మరింత అధ్వానంగా అపారిశుధ్యం తాండవిస్తుంది. ప్రభుత్వం ప్రజారోగ్య పై ఎంత ఖర్చు చేసినా పారిశుధ్య పనులు లోపం వల్ల ప్రజలు తరుచు అనారోగ్యానికి గురవుతున్నారని గ్రామస్తులు అంటున్నారు. వీధి కాలువల ఉన్న చెత్త చెదారం తొలగించి పారిశుధ్య పనులు మెరుగు పరచాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సజావుగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - డి.హీరేహాళ్: మండల ఎంపిడిఓ కార్యాలయం నందు శనివా రం ఎంపిపి పవిత్ర ఆధ్వర్యంలో మరియు ఎంపీడీవో శ్రీ భాస్కర్ బాబు అధ్యక్షతన శనివారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సజా వుగా సాగింది. రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి ఆదేశాలు మేరకు మండలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులపై,సంక్షేమ పథకాలపై చర్చించారు. ముందుగా వివిధ శాఖల పనితీరుపై సమావేశంలో చర్చించారు. అనంతరం ఎంపిపి పవిత్ర మాట్లాడుతూ మండలంలోని ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల మరియు గ్రామాల అభివృద్ధికి పాటు పడాలని కోరారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి జరిగే ఈ సమావేశానికి అధికారులు పాల్గొనాలని, ప్రతి గ్రామాలలో కూడ ప్రజా ప్రతినిధులు అందరూ ప్రజలకు ఇబ్బందీ కలగకుండా ఉండేందుకు కృషి చేయాలని కోరారు. ఏ గ్రామాలలో కూడా ఎటువంటి ఇబ్బంది సమస్య ఉన్నప్రజా ప్రతినిధులు, అధికారులు తీసుకువచ్చి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళి చర్చించి సమస్య పరిష్కారం దిశగా ముందుకు వెళదామని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజరాజు నాయక్, మండల వైసిపి కన్వీనర్ ఎం.వన్నూరస్వామి, జెడ్పీటీసి హసీనా భాను, మండల ఎంపిడిఓ భాస్కర్ బాబు, మండల డిప్యూటి తహసీల్దార్ బసవ కుమార్, గ్రామ సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజ ప్రతినిధులు

నేమకల్లులో సంబరాలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: కర్ణాటక రాష్ట్రానికి రెండవసారి ముఖ్యమంత్రిగా కురుబ కుల యుగపురుషుడు సిద్ధ రామయ్య ప్రమాణస్వీకారం చేయడంతో శనివారం జిల్లా కురుబ సంఘం ఆదేశాల మేరకు నేమకల్లు గ్రామంలో బొమ్మనహాళ్ మండలం కురుబ సంఘం అధ్యక్షులు పరమేశ్వర ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి భారీగా కేక్ కట్ చేశారు. అనంతరం వందలాదిమంది యువత బాణాసంచా కాల్చారు. భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కర్ణాటక ముఖ్యమంత్రిగా మన కులానికి చెందిన సిద్ధ రామయ్య ముఖ్యమంత్రిగా ఎంపిక అవడం తో కురుబ సంఘం మండల కురువ సోదరులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కురుబ సంఘ ఉపాధ్యక్షులు భీమప్ప, ఎంపిటిసి చిక్కన్న, మాజీ ఆలయ ధర్మకర్త వన్నూరు స్వామి, రమేష్, జగన్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న వశీకేరి మల్లికార్జున

విశాలాంధ్ర - ఉరవకొండ: ఉరవకొండ పట్టణం శివరామిరెడ్డి కాలనీలో ఒంటరి మహిళగా జీవిస్తున్న వృద్ధురాలు పింజరి లాలెమ్మకు ఉరవకొండ 15వ మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు వసికేరి మల్లికార్జున శనివారం నిత్యవసర సరుకులుతో పాటు ఆర్థిక సహాయాన్ని చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. లాలేమ్మకు ప్రభుత్వం ద్వారా నెల నెల పింఛను వస్తుంది అయితే ఈ నెల వచ్చిన పింఛను మహిళకు ఇవ్వడానికి వాలంటీర్లు గ్రామ సచివాలయ సిబ్బంది ఆమె ఇంటికి వెళ్లగా ఆమె తలుపులు వేసుకొని ఎక్కడకు వెళ్ళింది ఐదవ తేదీ వరకు కూడా ఆమె కోసం గాలింపు చేసినప్పటికీ ఆమె అందుబాటులో లేకపోవడంతో పింఛను తిరిగి ప్రభుత్వానికి వెనక్కి పంపడం జరిగింది. అయితే ఆ వృద్ధ మహిళ శనివారం ఉరవకొండకు వచ్చి తనకు మంజూరైన పింఛన్ ఇవ్వాలని తన ఆరోగ్యం సక్రమంగా లేకపోవడంతో బంధువుల ఇంటికి వెళ్లడం జరిగిందని ప్రభుత్వం అందించే పింఛను ద్వారానే బతుకుతున్నాని గ్రామ సచివాలయ సిబ్బందితో ఆమె మొరపెట్టుకుంది. దీంతో అక్కడే ఉన్న వార్డు సభ్యులు మల్లికార్జున స్పందించి ఈ నెలకు మంజూరైన 2750 మొత్తాన్ని అలాగే ఆమె జీవనం కోసం నిత్యవసర సరుకులను కూడా ఆయన వృద్ధ మహిళకు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ నరసింహులు, ఎంపీడీవో చంద్రమౌళి, ఐదవ సచివాలయ కార్యదర్శి పవన్, శంకర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌బిఏ కమిటీ రెండవ రోజు పరిశీలన

విశాలాంధ్ర - జెఎన్‌టియుఏ: జేఎన్టీయూ అనంతపురం ఇంజనీరింగ్ కళాశాల నేషనల్ బోర్డ్ అఫ్ అక్రిడేషన్ కమిటీ రెండవ రోజు సివిల్, కెమికల్ ఇంజనీరింగ్ విభాగాలను శనివారం పరిశీలించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వి సుజాత తెలిపారు.విద్యార్థుల తల్లి దండ్రులతో అల్యూమిని సభ్యులతో ముఖాముఖిగా పలు అంశాలపై అధ్యయనం చేశారు.పరిశోధన పరికరాలు, సిలబస్ రూపకల్పన, నియామకాలు, ఎన్ఎస్ఎస్, ఎన్సి, వివిధ దస్త్రాలను, మొదలగు అంశాలను క్షుణ్ణంగా చూశారు. అనంతరం ఉపకులపతి ఆచార్య జి. రంగ జనార్ధన, పీర్ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య యం. విజయకుమార్ , రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ ,డి ఈ ఆచార్యఇ. కేశవ రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్. భవాని, కెమికల్ విభాగధిపతి డాక్టర్ దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

మినీ సాఫ్ట్ బాల్ జట్ల ఎంపిక

విశాలాంధ్ర- రాప్తాడు : అనంతపురం ఆర్.డి.టి క్రీడామైదానంలో శనివారం ఏపీ మినీ సబ్ జూనియర్ అండర్-11, అండర్-13 బాల,బాలికల జట్ల ఎంపిక పోటీలను నిర్వహించామని ఏపీ సాఫ్ట్బాల్ సీఈఓ సి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఎంపిక పోటీలకు ఏపీలోని 13 జిల్లాల సాఫ్ట్బాల్ అధ్యక్ష, కార్యదర్శులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్బాల్ అసోసియేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు శశిభూషణ్, నాగేంద్రతో పాటు పీడీలు ప్రభాకర్, కేశవమూర్తి, గోపాలరెడ్డి, చంద్ర, ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీ.ఈ.ఓ వెంకటేశులు మాట్లాడుతూ ఏపీలోని వివిధ జిల్లాల నుండి సబ్ జూనియర్ మినీ సాఫ్ట్బాల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి అండర్-11, అండర్-13 బాల,బాలికల ఎంపిక పోటీలకు హాజరైన క్రీడాకారులందరికి క్రీడాభినందనలు తెలిపారు. ఈ సబ్ జూనియర్ మినీ సాఫ్ట్బాల్ పోటీలు క్రీడాకారులకు ప్రాథమిక స్థాయి నుండి మంచి క్రీడాకారులుగా ఎదిగే దానికి ఈ టోర్నమెంట్ చక్కగా ఉపయోగపడుతుందన్నారు. గ్రాస్ రూట్ లెవెల్ నుండి క్రీడాకారులు ఆడి.. ఎదగాలనేది ఆర్డిటి ముఖ్య ఉద్దేశమన్నారు. వారి స్ఫూర్తితో ఎంపికైన అండర్-11, అండర్-13 బాల, బాలికల జట్లు ఏపీకి ప్రాతినిధ్యం వహించి వచ్చేనెల జూన్ 6,7,8 తేదీలలో ఆర్డిటి అనంత క్రీడా గ్రామంలో జాతీయ సబ్ జూనియర్ మినీ సాఫ్ట్బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ బాల, బాలికల జట్లు పాల్గొంటాయన్నారు. రాష్ట్రస్థాయిలో సాఫ్ట్బాల్ క్రీడ ఎదగడానికి ఆర్డిటి సహాయ సహకారాలు మరువలేనివని ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంచూ బిమంచు ఫెర్రర్ కు అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

టీడీపీ నాయకుడు 'నేమకల్లు'మృతి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని శ్రీధర గట్ట గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు 'నేమకల్లు' (52) అనారోగ్యంతో మైసూర్ లోనే చికిత్స పొందుతూ శనివారం వేకువజామున మృతి చెందాడు. గత రెండు నెలల క్రితం గుండె ఆపరేషన్ చేయించుకున్నాడు. గత 20 రోజులుగా తీవ్ర అనారోగ్యం కావడంతో మైసూర్‌లో చికిత్స పొందుతున్నాడు. శనివారం పరిస్థితి విషమించి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు తనయుడు కాల్వ భరత్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించారు. కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ నేమకల్లు మృతి చెందడం చాలా బాధాకరం, టీడీపీ లో క్రియాశీలకంగా ఉంటూ పార్టీ కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన మృతి చెందడం చాలా దురదృష్టకరమని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప వ్యక్తం తెలియజేస్తున్నామని అన్నారు. నివాళులర్పించిన కాల్వ భరత్ వెంట టిడిపి మండల కన్వీనర్ బలరాం రెడ్డి, సింగల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, మాజీ డైరెక్టర్ మహేంద్ర, టిడిపి నాయకులు నవీన్, సంగప్ప, సైకిల్ షాప్ హనుమంతు, మాజీ ఎంపీటీసీ తిప్పేస్వామి, కృష్ణ ఉన్నారు.

పల్లకి సేవలో నరసింహస్వామి

విశాలాంధ్ర-ఉరవకొండ: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉరవకొండ మండలం పెన్నహోబిలం శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం స్వామి వారి పల్లకి సేవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు.సాయంత్రం శ్రీదేవి,భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అలంకరించి పల్లకీలో మేళతాళాల మధ్య ఆలయం చుట్టూ ఊరేగించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విజయ్ కుమార్, ఆలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా సత్తిరెడ్డి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-రాప్తాడు: నియోజకవర్గ కేంద్రం రాప్తాడు ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి భర్త, వైసీపీ మండల యూత్ కన్వీనర్ సత్తిరెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మండలానికి చెందిన వైసీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు సత్తిరెడ్డిని పూలమాలలతో ఘనంగా సత్కరించి భారీ కేకును కట్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఉన్నత పదవులు ఎన్నో అలంకరించాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కన్వీనర్ జూటూరు శేఖర్, ఎంపీపీ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

సిపెట్‌డిప్లమా ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: భారత ప్రభుత్వ సంస్థ సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ డిప్లొమా కోర్సులకు విద్యార్థుల నుంచి ఆన్లైన్ విధానంలో డబ్లూ డబ్ల్యూడబ్ల్యూ, సీఐపీఈటీ, జీవోవీ. ఐఎన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జాయింట్ డైరెక్టర్, హెడ్ డాక్టర్ శేఖర్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మూడు సంవత్సరాల వ్యవధి గల డిప్లొమా ఇన్ప్లాస్టిక్స్ టెక్నాలజీ (డీపీటీ), డిప్లొమా ఇన్ ప్లాస్టిక్స్ మౌల్డ్ టెక్నాలజీ (డీపీఎంటీ) కోర్సులకు పదో తరగతి పాస్, చదువుతున్న విద్యార్థులు, 2 సంవత్సరాల వ్యవధి గల పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ప్లాస్టిక్స్ ప్రాసెసింగ్ అండ్ టెస్టింగ్ (పీజీడీ పీపీటీ) కోర్సుకు బీఎస్సీ పాస్, ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ. 250, ఓబీసీ, జనరల్ విద్యార్థులు రూ.500 ఆన్లైన్లో రుసుము చెల్లించి ఈ నెల 28వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. విజయవాడ, అనంతపురం కేంద్రా లలో జూన్ 11వ తేదీన సీఐపీఈటీ అడ్మిషన్ టెస్ట్ ఆన్లైన్ పరీక్ష ఉంటుందన్నారు. ఎ జ్ఞానభూమి వెబ్సైట్ ద్వారా నిబంధనలను అనుసరించి అర్హులైన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ సదుపాయం కల్పించిందన్నారు. విద్యార్థులకు విడివిడిగా హాస్టల్ సదుపాయం కలదని తెలిపారు. కోర్సులో చేరాలనుకునే విద్యార్థులు అసిస్టెంట్ టెక్ని కల్ అధికారి శ్రీను 6300147965 ఫోనెనెంబర్ను సంప్రదించాలని కోరారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 21, మే 2023

సీపీఐ పోరాట ఫలితమే ఉపాధి హామీ పథకం

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: ఏళ్లతరబడి సీపీఐ చేసిన పోరాట ఫలితంగానే ఉపాధి హామీ పథకం అమలు కావడం జరిగిందని సీపీఐ అనుబంధం ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి, శింగణమల నియోజక వర్గం సీపీఐ కార్యదర్శి నారాయణ స్వామి సంయుక్తంగా పేర్కొన్నారు.ఈమేరకు శనివారం వ్యకాస జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దయ్య అధ్యక్షతన జిల్లా నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో శింగణమల నియోజక వర్గానికి చెందిన వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శింగనమల నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి నారాయణస్వామి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి, బుక్కరాయ సముద్రం మండల కార్యదర్శి మరిస్వామి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల కూలీలకు వ్యవసాయ కార్మిక సంఘంతో అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. గ్రామాల్లో పనులు లేక పట్టణ ప్రాంతాలకు వెళ్ళి ఇబ్బందులు పడకుండా ఉన్న ఊరిలోనే పనులు కల్పించే విధంగా కూలీల పక్షాన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనేక పోరాటాలు చేస్తోందని గుర్తు చేశారు.మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం సిపిఐ పార్టీ పోరాట ఫలితంగానే సాధ్యమైందన్నారు.ఆక్రమంలోనే సింగనమల నియోజకవర్గ పరిధిలోని నార్పల మండలంలో అప్పటి ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిందని గుర్తు చేశారు. అయితే ఇప్పటి బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర రాజకీయం చేస్తోందని ఏకరువు పెట్టారు. ఉపాధి హామీ పథకానికి కేంద్రం నిధులు విడుదల చేసేందుకు అనేక షరతులు పెడుతోందని దుయ్యబట్టారు.ప్రతి ఏటా నిధులు తగ్గిస్తూ పనులు జరిగే చోట మౌలిక వసతులు కల్పించకుండా వ్యవసాయ కూలీల పట్ల అమానుషంగా వ్యవహరిస్తోందని విరుచుకుపడ్డారు. అనంతరం శింగనమల నియోజకవర్గం వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సింగనమల నియోజకవర్గం అధ్యక్షుడుగా పుట్లూరు మండలం పెద్ది రాజు, కార్యదర్శిగా మల్లెల శ్రీనివాసులు తోపాటు 11 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం పుట్లూరు మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ. దళిత హక్కుల పోరాట సమితి మండల కార్యదర్శి రమేష్, నాయకులు వెంకట, తిరుపతయ్య, సత్యనారాయణ, సూర్యనారాయణ, లక్ష్మీనారాయణ, విజయ్, రవి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడండి

విశాలాంధ్ర-తలుపుల: మండలం సిపిఐ పార్టీ నాయకులు కదిరి డివిజన్ కార్యదర్శి కదిరప్ప, ఎంపీడీవో రామా నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కదిరి డివిజన్ కార్యదర్శి కదిరప్ప మాట్లాడుతూ తలుపుల మండలం పరిధిలో ఉన్న లక్కసముద్రం పంచాయతీలో సర్పంచ్ తులసమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతికి పాల్పడ్డారని, టీవీ ఛానల్ లో రావడంతో ఆ అవినీతిని విచారించి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో తెలియజేశారు. అదేవిధంగా తలుపుల కదిరి ప్రధాన రహదారిలో కొరుగుంటపల్లి వద్ద 1047 నెంబర్ లో ప్రభుత్వ భూమి అయితే కొద్దిమంది ఆక్రమించుకొని ఒక ప్రైవేటు వైద్యునికి అమ్మినట్లు సమాచారం ఉందని, తక్షణమే ఈ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కదిరప్ప డిమాండ్ చేశారు. అంతేకాకుండా గతంలో ఈ భూమిపైన పోలీస్ స్టేషన్ నిర్మించాలని, బోర్డు కూడా పెట్టడం జరిగిందని ,తరువాత పాత్రికేయులకు ఇంటి పట్టాలు ఇస్తామని అధికారులు చెప్పారని, ఇప్పుడు కొంత మంది వ్యక్తులు ఆక్రమించుకుంటున్నారని, అధికారులు తక్షణమే ప్రభుత్వమే కాపాడాలని కదిరి డివిజన్ కార్యదర్శి కదిరప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు హసన్, ఎల్ వి రమణ, సహాయ కార్యదర్శి సిద్దయ్య, ఖాదర్ హుస్సేన్, ఖాదర్ బాషా, హుస్సేన్ భాష కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతి చెందిన కవితకు న్యాయం చేయండి..

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామంలో గల లక్ష్మి నరసమ్మ సాకే పెద్ద ఓబులేసు కుమార్తె కవిత అనంతపురం లోని రూట్ హాస్పిటల్‌లో డాక్టర్ లక్ష్మీకాంతమ్మ అబార్షన్ చేసి వికటించడంతో కవిత మృతి చెందింది. ఈ విషయమై తల్లిదండ్రులు జిల్లా వైద్యాధికారులకు ఫిర్యాదు చేయగా, శనివారం చిగిచెర్ల గ్రామానికి జిల్లా నోడల్ అధికారి డాక్టర్ యుగంధర్ తో పాటు డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ శాల్వాని తదితరులు చేరుకొని కవిత ఏ విధంగా మృతి చెందింది అన్న వాటిపై విచారణ చేపట్టారు. మృతి చెందిన కవిత గూర్చి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తల్లిదండ్రులు మాట్లాడుతూ అబార్షన్ చేసినందుకు డాక్టర్ లక్ష్మీకాంతమ్మ 50 వేల రూపాయలు అడగడం జరిగిందని, ఈ డబ్బులను మొత్తం కూడా చెల్లించడం జరిగిందన్నారు. తదుపరి చుట్టుపక్కల ఇంట్లో వారిని తోపాటు చెల్లి సుజాత కూడా విచారించగా వాస్తవం బయటపడింది అన్నారు. నివేదికను తయారుచేసి జిల్లా కలెక్టర్కు పంపుతున్నట్లు డాక్టర్ యుగంధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమో భారతి, డిప్యూటీ డెమో త్యాగరాజు, హెల్త్ డిక్టేటర్ సుబ్రమణ్యం, వేణుగోపాల్ , మెడికల్ ఆఫీసర్ దిలీప్ కుమార్, సిబ్బంది సిహెచ్ ఓ, ఎంపీహెచ్, ఏఎన్ఎంలు, ఎడబ్ల్యూడబ్ల్యూలు పాల్గొన్నారు.

అవినీతి పార్టీతో పోరాడుదాం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: అవినీతి పార్టీతో టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పోరాడాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కమితం కాటమయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు స్థానిక టిడిపి కార్యాలయంలో 27, 28 వార్డులకు సంబంధించిన కమిటీ సభ్యులు ముఖ్య నాయకులతో వారు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం కమతం కాటమయ్య మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నాలుగేళ్ల పాలనలో అవినీతి, అరాచకాలు, దౌర్జన్యాలు, దాడుల తప్ప రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. కాబట్టి ప్రతి 50 ఏళ్లకు ఒక సెక్షన్ ఇన్చార్జిను నియమించుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. మనం పోరాడుతోంది అవినీతి పార్టీతోనన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని తెలిపారు. టిడిపికి ప్రజలు బలము అని నాయకులు కార్యకర్తలు, క్షేత్రస్థాయిలో వెళ్లి వైసిపి అవలంబిస్తున్న అవినీతి అరాచకాలపై సమాచారాన్ని తెలియజేయాలని తెలిపారు. రాబోయే ఎన్నికలలో పరిటాల శ్రీరాములు ఎమ్మెల్యేగా గెలిపించుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం గౌడ్, బోయ రవిచంద్ర, నాగూర్ హుస్సేన్, భీమినేని ప్రసాద్ నాయుడు, బొట్టు కృష్ణ, బీరే శ్రీనివాసులు, పటాన్ బాబు ఖాన్, పూలకుంట్ల మహేష్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగలో 70 శాతము నాసిరకమే

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మండల పరిధిలోని పాత చామలపల్లి, మరవకొత్తపల్లి, ఆర్ బి కే సెంటర్లలో శనివారం సిపిఐ రైతు సంఘం జిల్లా నాయకుడు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో సబ్సిడీ విత్తన వేరుశనగ పరిశీలించగా 70శాతము నాసిరకముగా ఉన్నట్లు తేలింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 15 రైతు భరోసా కేంద్రాలు ఉండగా, అందులో చాగలేరు, చిలమత్తూరు, మరవ కొత్తపల్లి, పల్లి పాతచామలపల్లి, ఆర్ బి కే సెంటర్ లకు మాత్రమే సబ్సిడీ విత్తన వేరుశనగ విచ్చేసింది. అయితే రెండు ఆర్బికే సెంటర్లలో సిపిఐ నాయకులు, రైతులతో కలిసి పరిశీలించగా వాటిలో బురకలు, రాళ్లు, నాసిరకంగా కాయలు దర్శనమిస్తున్నాయి. సగానికి పైగా నాసిరకం విత్తనాలు ప్రత్యక్షంగా రైతులు చూడడంతో అవాక్కయ్యారు. ఇలాంటి వాటిని రైతులు కొనుగోలు చేస్తే నష్టపోవాల్సిందే, కావున సంబంధిత అధికారులు స్పందించి రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేసి ఆదుకోవాలని, వెంటనే వచ్చిన సబ్సిడీ వేరుశనగను వెనక్కి పంపి, మండల రైతులు నష్టపోకుండా చూడాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో సిపిఐ రైతుల పక్షాన అండగా ఉండి పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చలపతి, బాలచంద్ర, రైతులు రామచంద్రారెడ్డి, జయచంద్ర రెడ్డి, అలివేలమ్మ, గంగ రత్నమ్మ, పురుషోత్తం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పనులను సకాలంలో పూర్తి చేయండి

విశాలాంధ్ర-రొళ్ల: జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద చేపడుతున్న అమృత్ సరోవర్ పనులను పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని జాయింట్ కమిషనర్ శివప్రసాద్, ప్రాజెక్ట్ డైరెక్టర్ రామాంజనేయులు తెలిపారు. మండల పరిధిలోని కొడగారిగుట్ట గ్రామంలో చెరువులో చేపడుతున్న పూడికతీత పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుల పూడికతీత మట్టిని తొలగించడం ద్వారా వర్షపు నీరు నిల్వ ఉంచి భూగర్భ జలాలు బాగా రుద్ది చెందుతాయని పేర్కొన్నారు. కూలీల శాతం మరింత పెంచి కూలీలు పనుల కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా స్థానికంగా పనులు చేసే విధంగా చూడాలని అధికారులకు తెలియజేశారు. కూలీలకు అనువుగా ఉండే పనులను కల్పించి వలసలు నివారించాలని తెలియజేశారు. ఉపాధి హామీ పనులు పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. అమృత్ సరోవర్ పనులను ఈ నెలాఖరు లోపల పూర్తి చేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి జయసింహ, ఎంపీడీవో రామారావు, కోర్స్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, ఏపీవో నాగరాజు, ఈసీ శివప్రసాద్, టి.ఏ లోకేష్, ఎఫ్ఎలు మల్లేష్, కృష్ణనాయక్, హనుమంతరాయప్ప, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక దాహానికి హద్దు లేదు

విశాలాంధ్ర-బత్తలపల్లి: వైకాపా నేతల ఇసుక దాహానికి హద్దు లేకుండా పోతుందని, అనుమతులు లేని చోట ఇసుక త్రవ్వకాలకు పూనుకుంటున్నారని బత్తలపల్లి తెలుగుదేశం పార్టీ నేతలు గోనుగుంట్ల నారాయణరెడ్డి, సురేంద్ర నాయుడు, వెంకటనాయుడు, చిదంబరెడ్డి, రవి, కేశవ, గురుప్రసాద్, బాలాంజనేయులు, చౌదరిలు ఆరోపించారు. శనివారం స్థానిక తెదేపా కార్యాలయంలో వారు మాట్లాడుతూ మండలంలోని దంపెట్ల, ఉప్పర్లపల్లి గ్రామాల వద్ద ఉన్న చిత్రావతి నదిలో ఇసుక త్రవ్వకాలు చేపట్టారని దీనివల్ల గరిశనపల్లి, రామాపురం ,కోడెకండ్ల, జ్వాలాపురం, ఓబులాపురం గ్రామాలలో ఇసుక తవ్వకాల వల్ల త్రాగునీరు సాగునీరు లేకుండా పోతుందని ఫిల్టర్ బావులు దెబ్బతినే ప్రమాదముందని తెలిపారు. ఈ గ్రామాలలో 500 దాకా బోరుబావులు ఉన్నాయని వైకాపా నేతలు ఇసుక దాహం వల్ల దెబ్బ తినే ప్రమాదం ఉందని విమర్శించారు. శుక్రవారం నాడు దంపెట్ల సమీపంలో ఉన్న చిత్రావతి నదిలో జయప్రకాశ్ పవర్ వెంచర్ సంస్థకు చెందిన టిప్పర్లు అక్రమంగా ఇసుక తరలిస్తుంటే ధంపెట్ల గ్రామానికి చెందిన రైతులు అడ్డుకొని అధికారులకు సమాచారం ఇచ్చి పట్టిస్తే వాటిపై కేసు నమోదు చేసి సీజ్ చేయకుండా ఎందుకు వదిలేసారని అధికారులను ప్రశ్నించారు. ఇసుక తవ్వకాలకు అధికారులు అనుమతులు ఇస్తే ఆయా గ్రామాల రైతులకు ఆత్మహత్య శరణ్యమని అన్నారు. రైతులు రైతు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని పేర్కొన్నారు. మండల స్థాయి అధికారుల స్పందించకపోతే జిల్లా స్థాయి అధికారులకు దృష్టికి తీసుకెళ్తామని టిడిపి నేతలు తెలిపారు.

నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: ప్రభుత్వ అనుమతులు లేకుండా ముందస్తు అడ్మిషన్లు చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుల్లాయ్ స్వామి,చిరంజీవి డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం జిల్లా కేంద్రంలోని నారాయణ మహిళల కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ముందస్తు అక్రమంగా అడ్మిషన్ లు చేస్తున్నటువంటి నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాలలో ఎటువంటి వసతులు లేకున్నా విచ్చల విడిగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. జెడ్ ఎఫ్ టి బి, ఐకాన్, ఐపీఎల్, కోస్పార్క్, ఎం పి ఎల్ కోర్సుల పేరుతో అధిక ఫీజుల వసూళ్ళను అరికట్టాలన్నారు.కోర్సులో చేరిన కొత్తలో ఒక ఫీజు, అదే కోర్సు పూర్తయిన తర్వాత ఒక ఫీజు వసూలు చేస్తూ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఏకరువు పెట్టారు.కరువు జిల్లాలో తమవంతు విద్యా సహకారం అందించాల్సిన కార్పోరేట్ విద్యాసంస్థలు లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తలిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారని విరుచుకు పడ్డారు.జిల్లాలో ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి హద్దు అదుపు లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత జరుగతున్నా ఆర్ఐఓ, డిఈఓ లు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని తూర్పారబట్టారు.తక్షణమే కలెక్టర్ స్పందించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యా సంస్థలపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమా మహేష్, నాయకులు వంశీ,మంజు, ప్రకాష్, మహేష్ రాజు, ఆనంద్ పాల్గొన్నారు.

చేనేత రిజర్వేషన్ చట్టాన్ని విధిగా అమలు చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: చేనేత రిజర్వేషన్ చట్టాన్ని విధిగా అమలు చేయాలని కోరుతూ శనివారం ఆర్డిఓ కార్యాలయం ఎదుట ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోలా రామాంజనేయులు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయడంలో పాలకులు విఫలమయ్యారని చేనేత రంగాన్ని ఆదుకోకపోతే ఆకలి చావులు, ఆత్మహత్యలే శరణ్యమని వారు తెలిపారు. వ్యవసాయ రంగం తర్వాత అన్ని వర్గాల ప్రజలు చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు అలాంటి పరిశ్రమ నేడు తీవ్ర సంక్షోభంలోకి కూరుకు పోతుంటే ఎమ్మెల్యే ఎంపీలు ఏమి చేస్తున్నారని వారు ప్రశ్నించారు. రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత పార్లమెంటు సభ్యుడు గోరంట్ల మాధవ్ పై ఉందని వారు తెలిపారు. చేనేత కార్మికులకు ముద్రణా పథకం కింద లక్ష రూపాయలు ఇవ్వాలని చేనేత కార్మికులకు ఇల్లు కట్టించాలని బడ్జెట్లో 1000 కోట్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. జూన్ 9వ తేదీన అమరావతి లోని కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ, ఆయుఖాన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నాగార్జున, చేనేత నాయకులు చౌడప్ప, హరి, అన్నం సూరి, వెంకటస్వామి, ఆంజనేయులు, ఈశ్వరయ్య, చంద్ర, సలీం, వలీ, రాజు, ఖాదర్ బాషా రాఘవేంద్ర, లక్ష్మీనారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి చేద్దాం

విశాలాంధ్ర-లేపాక్షి: మండల వ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించుకుంటూ గ్రామీణ ప్రాంతాలలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేసి వారి అభివృద్ధికి కృషి చేద్దామని ఎంపీపీ వెంకటరత్నమ్మ ప్రజా ప్రతినిధులకు అధికారులకు సూచించారు. శనివారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. శాఖల వారిగా సభను ప్రారంభించిన ఎంపీడీవో నరసింహనాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడ కూడా తాగునీటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. అయితే మరి కొంతమంది ప్రజా ప్రతినిధులు మాకు విధులు ఉన్నాయి కానీ అభివృద్ధికి పనులు లేవని ప్రశ్నించగా. ప్రభుత్వ నిధులు అందుబాటులో లేవని ఆయా శాఖ అధికారులు చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ లు అంజన్ రెడ్డి ,నీలావతి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షి మండలం నాయనిపల్లి పంచాయితీ పరిధిలోని లక్కేపల్లి చెరువులో ఉపాధి హామి పథకం కింద జరిగిన అమృత్ సరోవర్ పనులను జాతీయ ఉపాధి హామి పథకం జాయింట్ కమీషనర్ ఎం. శివప్రసాద్ పాటు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ రామాంజినేయులు శనివారం ఉదయం పరిశీలించారు. చెరువులో అమృత్ సరోవర్ పనులకు రూ.27.27 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. అయితే ఇప్పటి వరకు జరిగిన పనులపై ఆయన ఆరా తీసారు. మిగిలిన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏపిడి శివానందనాయక్, ఏపీఓ జ్యోతి, ఎన్ఆర్ఎస్ ఇంజినీర్ మధుసూదన్ రెడ్డి, ఉపాధి సిబ్బంది వారి వెంట ఉన్నారు.

టంగుటూరిని ఆదర్శంగా తీసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: టంగుటూరు ప్రకాశం పంతులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని గ్రంథాలయాధికారి కే. జయరాం తెలిపారు. శనివారం శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులు 12 రోజులుగా నిర్వహిస్తున్నందున విద్యార్థులు హాజరవు తున్నందున కథలు, స్పోకెన్ ఇంగ్లీష్, పుస్తక పఠనం చేయించడం జరిగిందన్నారు. అనంతరం ఆయన వర్ధంతి వేడుకలను ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ ఆయన నిరుపేద కుటుంబంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి ఆంధ్ర రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రిగా సేవలు అందించిన వ్యక్తి అన్నారు. ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదర్శంగా నిలిచారన్నారు. నిజాయితీగా ఆయన సేవలు అందించి అత్యంత పేదరికం అనుభవించారన్నారు. కావున ఆయన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠకులు మహమ్మద్, ప్రభాకర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న వైసిపి ప్రభుత్వం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణమునందు శనివారం తెలుగుదేశం పార్టీ సవితమ్మ కార్యాలయం నందు సవితమ్మ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ శుక్రవారం కడప జిల్లాలో పాత్రికేయులపై దాడి జరిగిన సంఘటనపై తీవ్రంగా ఖండించారు. అవినాష్‌రెడ్డి ఎంపీనా? లేక వీధిరౌడీనా?

వాస్తవాలను వెలికి తీసే, నిజాలను నిర్భయంగా ప్రసారం చేస్తున్న మీడియా ప్రతినిధులపై అవినాష్‌రెడ్డి రౌడీలు దాడి చేయడం దుర్మార్గం దాడికి తెగబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి, సీబీఐ విచారణకు హాజరు కాకుండా కుంటి సాకులు చెప్పి పారిపోతున్న అవినాష్ రెడ్డి బాగోతాన్ని కవర్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై వైసీపీ గూండాల దాడి చేయడందారుణం, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆమెతో పాటుగా త్రివేంద్ర నాయుడు, గోపాల్, ఐ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మంజునాథ్, మాజీ ఎంపీటీసీ ముద్దన్న, చిన్నపోతన్న, నాగేంద్రప్ప, వీరచిన్న,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం అందించాలి

విశాలాంధ్ర బ్యూరో-శ్రీసత్యసాయి: జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి అవసరమైన ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. శనివారం పుట్టపర్తి కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్, ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ, డైపీసీ) సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేవారికి రుణాలు అందించేలా బ్యాంకర్లు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో స్టాండప్ ఇండియా, పీఎంఈజీపి కింద పరిశ్రమల స్థాపన కోసం ముందుకు వచ్చే వారికి రుణాలు ఇచ్చేలా చూడాలన్నారు. స్టాండప్ ఇండియా కింద ఎస్టీ, ఎస్సిలకు 10 లక్షల రూపాయల లోపు రుణాలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. స్టాండప్ ఇండియా కింద ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎంత మందికి రుణాలు అందించారు అనే వివరాలను పరిశీలించాలని, ఏ కమ్యూనిటీకి రుణాలు మంజూరు చేస్తున్నారు అన్నది చూడాలని ఆదేశించారు. స్టాండప్ ఇండియా, పీఎంఈజీపి కింద రుణాలు మంజూరు చేయడం లేదని మెంబర్లు తెలియజేయగా, సంబంధించిన వివరాలు అందిస్తే పరిశీలిస్తామన్నారు. ఏపీఐఐసి భూముల్లో గ్రౌండ్ వాటర్ శాఖ అనుమతి తీసుకున్న తర్వాత బోర్లు వేయాలని సూచించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎస్.చాంద్ భాష, ఏపీపీసీబీ ఎన్విరాన్మెంటల్ అధికారి శంకర్రావు, ఏపీఎస్పీడీసీఎల్ డిఈఈ మోసెస్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మురళీమోహన్, లీడ్ జిల్లా మేనేజర్ రమ ణ కుమార్, ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ బ్రాంచ్ మేనేజర్ వెంకట్ మహేష్, లేబర్ అసిస్టెంట్ కమిషనర్ రఘురాములు, జిల్లా ఫైర్ అధికారి శంకర ప్రసాద్, దళిత్ చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటరమణ,ఎస్సీ,ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ జిల్లా కోఆర్డినేటర్ ప్రసాద్, అహుడ వైస్ చైర్మన్ మురళి కృష్ణ గౌడ్, మార్కెటింగ్ ఏడి నరసింహ మూర్తి, అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ సిబ్బంది ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: మండల పరిధిలోని పంతులచెరువు పంచాయతీ ఫీల్డ్అసిస్టెంట్ ఆంజనేయులు ఈనెల 2వ తేది విద్యుత్ ప్రమాదంలో మృతిచెందడం జరిగింది. మృతుని కుటుంబానికి ఎంపిడివో శంకతుల. అధ్వర్యంలో,ఉపాదిహామీ పథకంలో పనిచేస్తున్నా తోటి సిబ్బందితో కలిసి,అంజినేయులు కుటుంబ సభ్యులుకు 25,500 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎపిఓ, మంజుల, ఈసీ, బాలునాయక్, టీఏ, లు, అనసూయమ్మ, గంగాధర్, జాహిర్, హిమకర్,ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆరిఫ్, తాజుద్దీన్, గుర్రప్ప, శ్రీనివాసులు,వేమన్నారాయణ, ఏవి, రమణ,మూడే తిరుపాల్ నాయక్, మధు, విశ్వనాథ్ రెడ్డి, అబ్బోల, ఆంజనేయులు, రాజునాయక్, రవికుమార్ రెడ్డి, తాటిచెర్ల:బావాజీ, కంప్యూటర్ ఆపేరేటర్లు, వీరరెడ్డి, జయచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

సిద్ధరామయ్య ప్రమాణ స్వీకారం చేయడం అభినందనీయం

విశాలాంధ్ర-పుట్టపర్తి: కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి గా సిద్ధరామయ్య రెండవ సారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా కురువ సంఘం నాయకులు, అభినందనీయమన్నారు. శనివారం చిత్రావతి హారతి ఘాటు వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూజిల్లా కురవకుల అగ్రగణ్యుడు రెండవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభ సందర్భంగా జిల్లా కురవ సంఘం నాయకులు సామ కోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో జిల్లా సంఘం నాయకులు కేసాని ఆదినారాయణ, కమ్మన్న, గోరంట్ల కిష్టప్ప (మనం దినపత్రిక రిపోర్టర్) నరసింగ రాయనపల్లి జనార్ధన, కర్ణాటక నాగేపల్లి సురేష్ తదితర కురువ సంఘం నాయకులతో కలిసి పుట్టపర్తి లోని చిత్రావతిఘాట్ వద్ద కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేసారు.

ఘనంగా ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: జూనియర్ ఎన్టీఆర్ 40వ జన్మదిన వేడుకలను ఎన్టీఆర్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ రాష్ట్ర కన్వీనర్ నరేంద్ర చౌదరి ఎన్టీఆర్ కల్చరల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలారి చంద్రమోహన్ బాబు తదితరులు కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పేదలకు అన్నదానంతో పాటు దుస్తులను కూడా పంపిణీ చేశారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు బ్రెడ్లు కూడా పంపిణీ చేశారు. తదుపరి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం రక్తదాన శిబిరం వృద్ధులకు చీరల పంపిణీ కేక్ కటింగ్ కార్యక్రమాలు కార్యక్రమాలు ప్రెసిడెంట్ అంజి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతి థిగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ రాష్ట్ర కన్వీనర్ నరేంద్ర చౌదరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకి, కార్యదర్శి నవకుమార్, ఉప కార్యదర్శి రమేష్, కోశాధికారి ముత్యాలు, ప్రధాన కార్యదర్శి తూ కారాం, సభ్యులు హేమంత్, కరుణాకర్, చందు, పవన్, చరణ్, సురేష్ పాల్గొన్నారు.

ధర్మవరంటౌన్: జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని రక్త బంధం ఆర్గనైజేషన్ కన్నా వెంకటేష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 25 మంది అభిమానులు తమ రక్త దానాన్ని ఇచ్చి మానవత విలువలను పెంచారు. రక్తదాన శిబిరం వల్ల ఎంతో మంది రక్తం లేని వారికి తల సేమియా వ్యాధిగ్రస్తులకు నేటి రక్తం ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు టెక్నికల్ అసిస్టెంట్ హరితోపాటు అభిమానులు పాల్గొన్నారు.

ఇంటర్ లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - అగళి : స్థానిక ఆదర్శ పాఠశాలలో ప్రథమ ఇంటర్ లో ప్రవేశాలకు ఆన్లైన్ లో ఈనెల 22 నుంచి జూన్ 7 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ చక్రదారి తెలిపారు. జూనియర్ ఇంటర్మీడియట్ (సీఇసీఎంఇసి బైపిసి గ్రూప్ లకు ఇంగ్లీష్ మీడియం)లో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వెబ్సైట్ లో ఓసీ బిసి ఈడబ్ల్యూ ఎస్ వారు .200 ఎస్సి ఎస్టి విద్యార్థులు 150 చెల్లించి అప్లై చేసుకోవలన్నారు ప్రవేశాలు 10 వ తరగతి మార్కుల మెరిట్ ద్వారా రిజర్వేషన్స్ లు ఆధారంగా ప్రవేశాల్లో అవకాశం కల్పిస్తారన్నారు.